VISALANDHRA VIJAYAWADA PHONE No. 376

6 పేజీలు 7 నయాపైసలు రిజిస్టర్డు నెం. H-208 A

201668

విశాలాంధ్ర

విజయవాడ] 5-3-1964 • గురువారం [సంపుటి 13 సంచిక 336

'విశాలాంధ్ర'
చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	28 00	30 00
ఆరు మాసాలు	14 00	15 00
మూడు మాసాలు	7 00	7 75
ఒక మాసం	2 40	2 60

కుష్ఠు సమస్త మొహ వ్యాధులకు
బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
లెపిసన్ అమోఘ ఔషధము!!!
వివరములకు గ్రంధేరమురామగుప్త
అమర జ్యోతి ఫార్మసీ నూజివీడు కృష్ణాజిల్లా

రక్షణచట్టంక్రింద ముమ్మరంగా సత్యాగ్రహాల అరెస్టు

అనంతపురంలో శాసన మండలి ప్రతిపక్ష ఉప నాయకుడు శ్రీ సదాశివన్, జగ్గయ్యపేట మదనపల్లి కేంద్రాల్లో శాసనసభ్యులు శ్రీ పిల్లలమర్రి, శ్రీ డి. సీతారామయ్యగార్లకు రిమాండ్

లక్ష్యంనెరవేరేవరకు సత్యాగ్రహం కొనసాగింపు: శ్రీ వై. వి. కృష్ణారావు ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 4

అదనపు ఖిస్తుకు వ్యతిరేకంగాను, బంజర్ల సత్వరపరిష్కారానికి గత నెలరోజులుగా సాగుతున్న సత్యాగ్రహ ఉద్యమం మరింత ఉధృతంగా ఇకముందుకూడ కొనసాగుతుందని, అఖిలపక్ష కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ వై వి కృష్ణారావు నేడిక్కడ ప్రకటించారు

బడ్జెట్‌పై జరిగిన చర్చకు ముఖ్యమంత్రిచెప్పిన సమాధానం ప్రస్తుత పరిస్థితుల కనుగుణమైన స్థాయిని అందుకోకపోవడం విచారకరమని శ్రీ కృష్ణారావు వ్యాఖ్యానించారు.

కొత్త ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి బడ్జెట్‌పై జరిగిన చర్చకు ఇచ్చిన సమాధానం చెప్పుతూ సత్యాగ్రహాన్ని విరమించుకోవలసిందిగా విజ్ఞప్తి చేసిన అంశాన్ని శ్రీ వై వి. కృష్ణారావు ప్రస్తావిస్తూ ఏ రెండు లక్ష్యాలకైతే సత్యాగ్రహం తలపెట్టబడిందో, ఆ లక్ష్యాలు నెరవేరే వరకు సత్యాగ్రహం విరమించే ప్రశ్న ఉద్భవించదనీ, భవిష్యత్ సాధనకై సత్యాగ్రహ ఉద్యమాన్ని మరింత ఉధృతంగా కొనసాగిస్తామని శ్రీ కృష్ణారావు అన్నారు.

అఖిల ఎక్ కార్యాచరణ సమితి రూపొందించిన కార్యక్రమానుసారం సత్యాగ్రహోద్యమం పాగుతుందని, కొత్త ముఖ్యమంత్రి బడ్జెట్‌పై జరిగిన చర్చకు ఇచ్చిన సమాధానం ప్రస్తుత పరిస్థితుల కనుగుణ్యమైన రీతిలో లేదని, సైగా తీవ్రఅసంతృప్తికరంగా ఉందని శ్రీ కృష్ణారావు వక్కాణించారు.

భారత-పాకిస్తాన్ సరిహద్దు ఘటనలు జనవరిలో 25 జరిగినట్లు శ్రీమతి అక్కమ్మ మీనన్ ప్రకటన

న్యూఢిల్లీ మార్చి 3

భారత-పాకిస్తాన్ సరిహద్దులలో జనవరి నెలలో 25 సంఘటనలు జరిగినట్లు రాజస్థాన్, త్రిపుర, వంగాల్ రాష్ట్రాలనుండి సమాచారం అందినట్లు సరోజినాగాళా ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ వేడు రాజ్యసభలో ప్రకటించారు

వీటిలో రాజస్థాన్‌నుండి వచ్చిన మూడు, పంజాబునుండి రెండు, త్రిపురనుండి వచ్చిన ఏడు సంఘటనలు జరిగినట్లు వార్తలు వచ్చాయి

రాజస్థాన్- వాఘ్‌మ పాకిస్తాన్ సరిహద్దులో జరిగిన సంఘటనలలో, ఒంటెలను, ఎడ్లను తీసుకుపోవటం, దోపిడ్లు దొంగతనాలకు సంబంధించి చినవసీ, పంజాబు సరిహద్దులో, కొందరు పాకిస్తాన్ దుండగులు భారత భూభాగంలో ప్రవేశించటానికి ప్రయత్నించగా కాపలాదారులు కాల్పులు జరపగా తిరిగిపోయారనీ, త్రిపుర సరిహద్దులో సాయుధులైన పాకిస్తాన్ దుండగులు భారత భూభాగంలోనికి ప్రవేశించి సరిహద్దు కావలనై నికులపై దాడిచేశారనీ ఒక సంఘటనలో చాపు ఐస్తీప్రాంతంలోకి ముగ్గురు పాకిస్తాన్ పోలీసులు తొరుచి భారతీయుల ఎద్దులను ఎనిమిదింటిని తోలుకుపోయారని శ్రీమతి మీనన్ తెలియజేశారు.

ఫిబ్రవరి నెలలో జరిగిన సంఘటనల వివరాలు అందలేదనీ జనవరి, ఫిబ్రవరి నెలలలో జరిగిన సంఘటనల గురించి ఎప్పటి బెంగాల్, అస్సాంరాష్ట్ర ప్రభుత్వాలనుండి సమాచారం కోసరం ఎదురుచూస్తున్నామని శ్రీమతిమీనన్ చురొక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఖమ్మం, జనగామ, గన్నవరం, హిందూపురం, విజయవాడ, మధిర కేంద్రాల్లో సత్యాగ్రహులపై రక్షణచట్ట దుర్వినియోగం

విజయవాడ, మార్చి 4

రక్షణచట్టంక్రింద అనేకచోట్ల సత్యాగ్రహులను ముమ్మరంగా అరెస్టు చేస్తున్నారు. అనంతపురంలో శాసనమండలి ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ సదాశివన్, జగ్గయ్యపేటలో శాసనసభ్యుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, మదనపల్లిలో శాసనసభ్యుడు శ్రీ డి. సీతారామయ్యగార్లను నిన్న రక్షణచట్టంక్రింద అరెస్టు చేశారు.

తాడేపల్లిగూడెం ఖమ్మం జగ్గయ్యపేట, గన్నవరం, హిందూపురం విజయవాడ, మధిర, కాకినాడ స్త్రీ, అనంతపురం మొదలగుచోట్ల అనేకమంది సత్యాగ్రహులను ఇదే విధంగా రక్షణచట్టం క్రింద అరెస్టు చేసినట్లు వార్తలందాయి.

మొన్న, దర్శి, కలికిరి శేంధ్రాలలోను, ఈనెల 29 న తాడిపత్రి మొదలుచోట్లాకూడా సత్యాగ్రహులను దేశరక్షణచట్టంక్రింద అరెస్టుచేసి రిమాండులో ఉంచారు

శాసనసభ ప్రతిపక్ష ఉపనాయకులు శ్రీ నాగిరెడ్డిగారిని ఇది వరకే దేశరక్షణ చట్టం క్రింద అరెస్టుచేసిన విషయం పాఠకులకు విదితమే

కృష్ణాజిల్లా గన్నవరంలో నేడు సత్యాగ్రహం చేసిన 70 మందిని అరెస్టు చేశారు. అందులో 15 మందిని రిమాండు చేసి విజయవాడకు తెచ్చారు.

అత్కూరు గ్రామానికి చెందిన శ్రీ మూల్పూరి శివరామయ్య నాయకత్వాన 53 గురు గన్నవరం తాలూకా ఉయ్యూరు నియోజకవర్గానికి చెందిన 17 మంది సత్యాగ్రహులు శ్రీ పెనమకూరి కృష్ణమూర్తి (ఉయ్యూరు బ్లాక్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి), శ్రీ మద్రెడ్డి రామకోటిరెడ్డి (ఏకమూరు పంచాయతీ అధ్యక్షులు), శ్రీ కోనేశ్వరరావు (ట్రేడ్‌యూనియన్ కార్యకర్త) గార్ల నాయకత్వాన మొత్తము 70 మంది సత్యాగ్రహులు చేశారు.

రిమాండ్ చేయబడిన వారి పేర్లు:

శ్రీయుతులు మూల్పూరి శివరామయ్య (దళనాయకుడు), నిమ్మకూరు వుల్లయ్య (అప్పారావుపేట పంచాయతీ అధ్యక్షులు) బొబ్బా వెంకటరత్నం, అనం వ్రకాశరావు, అక్కినేని అంజయ్య, కలపాల ఆనందరావు, బళ్ళమూడి వెంకటేశ్వరరావు, చోడిశెట్టి వెంకటేశ్వరరావు, మద్రెడ్డి రామకోటిరెడ్డి (ఏకమూరు పంచాయతీ అధ్యక్షులు), కడియాల కోనేశ్వరరావు పెనమకూరి కృష్ణమూర్తి, గుర్రాల వెంకటేశ్వరరావు, రాళ్ళూరి వెంకయ్య, పెంకెండ్ర శ్రీరాములు, బొమ్మా రెడ్డి బసవారెడ్డి.

తాడేపల్లిగూడెం

గణపవరం పంచాయతీ అధ్యక్షులు మండల కాంగ్రెస్ సభ్యులు శ్రీ పేదిరెడ్ల కృష్ణరాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తేగేనుల సూరపరాజుతో సహా మరి పలువురు కాంగ్రెస్ వ్రముఖులే దిక్కడ సత్యాగ్రహం చేశారు 70 సంవత్సరాల వృద్ధ కాంగ్రెస్‌వాది శ్రీ చింతల పాటి అప్పిరాజు, కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు మండల కాంగ్రెస్ సభ్యులు శ్రీయుతులు మిక్కిలినేని రాజా, ఆచంట నారాయణరాజు, యల్ వాసిరాజు కాది రామరాజు, నిరిపల్ల సింహాద్రిరాజు గ్రామపంచాయతీ అధ్యక్షులు కాంగ్రెస్ సభ్యులు నండ్యాల వెంకట సత్యనారాయణరాజు. శ్రీ గాదిరాజు కృష్ణరాజు గారలు కూడా నేటి సత్యాగ్రహంలో వున్నారు

సత్యాగ్రహానికిముందు గణపవరం గ్రామం నుండి సత్యాగ్రహులు, ప్రజలు అనేక బండ్లపై పెద్ద ఊరేగింపుగా బయల్దేరకు వచ్చారు

సత్యాగ్రహులు 122 మందిని స్థానిక తహశీల్ కార్యాలయం ముందు పోలీసులు అడ్డగించారు

చివరకు తహశీల్దారు స్వయంగా వారి కోర్కెను మన్నించి, ఆవరణలోనికి వచ్చి కూర్చుని, సత్యాగ్రహులు చెప్పిన విషయాల్ని విన్నాడు.

ఆ తదుపరి పోలీసులు వారందర్నీ అరెస్టు చేశారు.

నేడు సత్యాగ్రహం చేసిన 122 మందిని స్థానిక సెకండ్‌క్లాస్ మాజిస్ట్రేటు దేశ రక్షణ చట్టం 41వ సెక్షన్ 5వ క్లాజుక్రింద పదిరోజుల పాటు కస్టడీకి పంపడానికి ఉత్తర్వు చేశారు.

ఖమ్మం జిల్లాలో అరెస్టులు

తీర్థాల పంచాయతీ అధ్యక్షులు శ్రీ బోదెర్ల వీరయ్యగారి నాయకత్వాన జిల్లా కలెక్టరు కార్యాలయముందు సత్యాగ్రహం చేసిన అనంతసాగరం, తిమ్మాపురం, పావటవల్లి, కోటపాలెం, గ్రామాలకు చెందిన 43 రైతులను వ్యవసాయ కార్మికులను డి ఎస్ పి నేడిక్కడ రక్షణ చట్టం క్రింద అరెస్టుచేసి రిమాండులో వుంచారు ఈ దానికి పోలీసు వీరయ్య, గంపెల పిచ్చయ్య కె సీతారామయ్య గార్లు (మిగతా 6 వ పేజీలో)

శాసనసభలో ప్రకటన

హైదరాబాద్, మార్చి 4

కమ్యూనిస్టు శాసనసభ్యులు శ్రీ పిల్లల మర్రి వెంకటేశ్వర్లును కృష్ణాజిల్లా జగ్గయ్యపేటలోను, శ్రీ డి సీతారామయ్యను చిత్తూరు జిల్లా మదనపల్లిలోను సత్యాగ్రహం చేస్తుండగా, నిన్న భారత రక్షణ చట్టంక్రింద పోలీసులు అరెస్టుచేశారని శాసనసభలో స్పీకర్ శ్రీ వి.వి. సుబ్బారెడ్డి నేడు ప్రకటించారు

సత్యాగ్రహంపై హింసాకాండ

అనంతపురం, మార్చి 3

అనంతపురంలో సత్యాగ్రహ సందర్భంలో దేశరక్షణచట్టంక్రింద అరెస్టుచేసిన మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ హొన్నూరప్పను పోలీసు ఇన్‌స్పెక్టరు రామారావు, డి. యస్ పి. సుబ్బారెడ్డి బూటుకాళ్లతో తన్ని, భాషలో కొట్టి తీవ్రంగా హింసించారు

జాతీయ కోర్కెలకై మద్రాసు రాష్ట్రంలో కార్మికుల నిరాహారదీక్ష

మద్రాసు, మార్చి 3

అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యవరణ సమాజ్యపీలపు ననుసరించి నేడిప్పుడు మూడు కేంద్రాలలో 54 మంది కార్మిక నాయకులు మూడు రోజుల నిరాహార దీక్ష ప్రారంభించారు.

మద్రాసు కార్పొరేషన్ సభ్యులు శ్రీ ఎన్ కృష్ణమూర్తి నిరాహారదీక్ష పూనినవారిలో ఉన్నారు.

తంజావూరులోకూడా 54 మంది కార్మిక నాయకులు నిరాహారదీక్ష ప్రారంభించారు

ఉంకోణం, నాగపట్నం, కి వలూరు తిరువారూర్, వడసత్తి మంగళం, తిరుత్తురై, పుండి ప్రాంతాలలోకూడా నిరాహారదీక్ష ప్రారంభమైనట్లు వార్తలు వచ్చాయి

మదురై జిల్లాలో 43 మంది నిరాహారదీక్ష ప్రారంభించారు మాజీ కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యులు శ్రీ కె టి కె తంగమణి మదురైలో ఒక కేంద్రంలో నిరాహారదీక్షకు ప్రారంభోత్సవం చేశారు మదురై జిల్లాలో వందమందికి పైగా నిరాహారదీక్ష ప్రారంభించినట్లు ఆయన తెలియజేశారు.

ప్రభుత్వవిధానాలపట్ల ప్రజలలో అసంతృప్తి

పెల్లుబుకుతున్నదని శాసనమండలిలో శ్రీ మద్దుండుద్ఘాటన

హైదరాబాద్, మార్చి 3

తియ్యటి మాటలతో ఇంకా ఏ మాత్రం ప్రజలను మోసగించడం సాధ్యపడదని, వాటివల్ల ప్రజలకు ఏ మాత్రం ఉపశమనం కలుగదని శాసనమండలిలో బడ్జెట్‌పై నేడు చర్చను ప్రారంభిస్తూ ప్రతిపక్ష నాయకులు శ్రీ మద్దుం మొహియుద్దీన్ విమర్శించారు.

ఆధిక వస్తువుల ధరలతోను దానితోపాటు జీవన వ్యయం కూడా పెరగటంతోను ప్రజలు దుర్భర దారిద్ర్య జీవితాన్ని గడవవలసి వస్తోందని మద్దుం అన్నారు ధరలు వివరీతంగా పెరిగిపోయినప్పటికి, వాటిని అదువులో పెట్టటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమవటం దారుణమని ఆయన విమర్శించారు

"కార్మిక అశాంతి ఉత్పత్తి పడిపోవుట, ధరలు పెరుగుట లాంటి ఎరిస్తితులు విస్పష్టంగాఅగుపిస్తుంటే రాష్ట్రిఆర్థికపరిస్థితిని బడ్జెట్ ఉపన్యాసంలో ఎంతో వ్యక్తికరంగా చిత్రించటం ఆత్మసంతృప్తి హేతువే. బోనీ ఈ ఎద్దరుబు రాష్ట్రంలో లేవాఅంటే వీటన్నిటిని మంత్రి అంగీకరించాలి."

నిత్యజీవితావసర వస్తువులపైన కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ డ్యూటీని పెంచడం, రాష్ట్ర ప్రభుత్వం సేల్సుటాక్సును విధించడం, ఇవన్నీ చాలవన్నట్లుగా భూమిపై అదనపు శిస్తును వీధించడంతో ప్రజలు మరింత అసంతృప్తి చెందారు పన్నులతో వ్రజాసీకం విసుగెత్తిపోతోంది.' అని మద్దుం హెచ్చరించారు

అందుచేతనే సత్యాగ్రహ ఉద్యమం ఇంత విస్తృతంగాను, ఉధృతంగాను జరుగుతోందని ఇప్పటికైనా ప్రభుత్వం తన మొండి వైఖరిని విడనాడి, అదనపు శిస్తును ఉపసంహరించుకొని, బంజర్లను వేదలకు పంచాలని మద్దుం డిమాండ్

(మిగతా 2 వ పేజీలో)

శ్రీ లక్ష్మీనరసరాజు అరెస్టు

159 మందిచే సామూహిక సత్యాగ్రహం

నరసాపురం, మార్చి 4

జిన్నూరు పంచాయతీ అధ్యక్షులైన రైతుజమీనాయకుడు అయిన శ్రీ భూపతిరాజు లక్ష్మీనరసరాజుగారి నాయకత్వాన నేడు నరసాపురంలో తహసీల్‌దార్ కార్యాలయం ఎదుట సత్యాగ్రహం చేశారు.

ఈదళాలకు నాయకత్వంవహించిన శ్రీలక్ష్మీనరసరాజు గారిని రక్షణ చట్టం క్రింద అరెస్టు చేశారు మరో ఆయగురిని అరెస్టుచేసి తర్వాత విమిదలచేశారు. అంతకు ముందు జిన్నూరు నుండి సైకిళ్ళపై తాలూకా కార్యాలయంవరకు పెద్ద ఊరేగింపు జరిగింది

28-2-64 తేదీన విజయవాడ తాలూకా ఆఫీసు ఎదుట గోగులు గంగులుగారి నాయకత్వాన, సత్యాగ్రహంచేస్తున్నవారిని పోలీసులు క్రిందపడద్రోసి లాగుతున్న దృశ్యం.

పంచాయతీ రాజ్య పాలనలో దుర్వ్యయం, దుబారా

శాసనసభలో సమాజ వికాసపద్ధుపై మాట్లాడుతూ ఎ. వెంకటేశ్వరరావు విమర్శ

హైదరాబాద్, మార్చి 3

ప్రణాళికా లక్ష్యాలు నెరవేరలేదని మధ్యంతర పరిశీలన నివేదికలో ప్రభుత్వం అంగీకరించినప్పటికి ప్రణాళికా మంత్రి యిప్పుడు తన ప్రసంగంలో ఆ విషయాన్ని అంగీకరించకపోవడం విచారకరమని నేడు శాసనసభలో సమాజ వికాసం, పంచాయితీ రాజ్యం పద్దులపై చర్చను ప్రారంభించుతూ కమ్యూనిస్టు - ప్రజాతంత్ర పక్ష నాయకుడు శ్రీ ఎ. వెంకటేశ్వరరావు విమర్శించారు పంచాయితీ సమితులు, పరిషత్తులలో జరుగుతున్న దుర్వినియోగాన్ని దుబారాను అండించారు

శ్రీ వెంకటేశ్వరరావు తమ ప్రసంగంలో ఇలా అన్నారు

పంచాయతీ రాజ్యంలో పంచాయతీలు, సమితులు, జిల్లా పరిషత్తులు - అనుమానం అంకుస్తుతున్నట్లు గొప్పగా చెబుతున్నారు. కాని అయిదు అంకస్తు లున్నట్లు చెబితే ఉచితంగా ఉంటుంది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతోక్యాలే ఈ రెండు అంకస్తులు.

ఆహారోత్పత్తిలక్ష్యాలను ప్రభుత్వంపెంచుతో లేక పోయింది. ఇందుకు ప్రకృతి వైపరీత్యాలే కారణాలని ప్రభుత్వం వాదిస్తూంది. ఇది హాస్యాస్పదమైన విషయం. ఒక వైపున తమ వ్యవసాయ ప్రణాళికలన్నీ - ప్యాకేజి పథకం, రసాయన ఎరువుల పథకం, మేరి విత్తనాల పథకం అన్నీ జయప్రదం అయినాయని అంటూ మరో వైపున ఆహారోత్పత్తి లక్ష్యాలను సాధించలేక పోయామని అటున్నారు ఈ వైపరీత్యానికి ప్రధాన కారణాలు ఈ పథకాలు అమలు జరుగుతున్నతీరు. అంతగొంది తనం. దుబారాలు, పంచాయతీ రాజ్యంలోని మూడు అంతస్తులకు ఆక్రమించుకొని కూర్చున్నది భూస్వాములు, వడ్డీ వ్యాపారస్తులు అన్నీ. ఈ పథకాలన్నిటిని ఈఅల్పసంఖ్యాక వర్గం వినియోగించుకుంటున్నాడు. శతాంశం మాత్రం ప్రజలకు అందుతూంది. భూస్వాములు, వడ్డీ వ్యాపారస్తుల ఆధిపత్యం ఈ సమితులపై, పరిషత్తులపై, సహకారసంఘాలపై పోశేనే కాని సామాన్యప్రజలకు ఈ ఫలితాలు అందుబాటులోకి రావు.

శ్రీలంకుతాలూకా కోమట్లగూడెంగ్రామంలో పంచాయతీ అధ్యక్షునిపై అవిశ్వాస తీర్మానం ఆమోదించారు కాని ఆ స్థానిక తిరిగి ఎన్నికలు జరపలేదు. ప్రభుత్వం నిర్బుదల ఉత్తర్వు ఇవ్వడమే కారణం. వరంగల్ జిల్లా నరసన్నపేట వడనగా రెండుసంవత్సరాలు ఉత్తమపంచాయతీగా రాష్ట్రప్రభుత్వం ఎన్నిక జేసింది. కాని ఈపంచాయతీవి రద్దుచేశారు. కాని ఈపంచాయతీ అధ్యక్షునిపై ఎట్టిదోషారోపణలూ లేవు. మరి ఎందుకు రద్దుచేసినట్లు? ఈ పంచాయతీలగురించి ప్రభుత్వం చకచకా చర్యలు తీసుకుంది. కాని మరొక పంచాయతీ సమితిలో ఒకే ఓటుందుకని మూడు సూతుల వద్దిదీలు, ఒక ఎన్నిక, ఎనవుడు, ఒక అయిర్ ఇండియా

(మిగత 6 వ పేజీలో)

ప్రైవేట్ టెలిగ్రాములపై విలేకరులకు సూచన

విశాలాంధ్ర ఎత్తికకు టెలిగ్రాముల ద్వారా వార్తలు పంపడానికి "టెలిగ్రాఫ్ అథరైజేషన్" ఇవ్వవలసిందిగా చాలా చోట్లనుండి మాటలు వస్తున్నాయి.

'టెలిగ్రాఫ్ అథరైజేషన్' అందరికీ ఇవ్వడం సాధ్యంకాదు అంచేత అత్యవసరమనుకున్న వార్తల్ని "విశాలాంధ్ర - విజయవాడ" ఆడ్రెసుకు ప్రైవేట్ - టెలిగ్రాములద్వారా ఎంపండి. ప్రైవేట్ టెలిగ్రాములైతే మొదటి 80 పదాలకు 0-75 న పై, ఆపైన ప్రతి 5పదాలకు 0-07న పై వసూలుచేస్తారు.

—విశాలాంధ్ర మేనేజరు



గుంటూరుజిల్లా వినుకొండలో ఫిబ్రవరి 26 న శ్రీ పి వి శివయ్య ఎం. ఎల్. ఏ, గారి నాయకత్వాన పెయ్యిమంది సత్యాగ్రహం చేసినప్పటి దృశ్యం.

శాసనసభలో వాయిదా తీర్మానాల త్రోసివేత

హైదరాబాద్ మార్చి 4

ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్య ప్రభృతులు ప్రతిపాదించిన రెండు వాయిదా తీర్మానాలను స్పీకర్ శ్రీ వి వి సుబ్బారెడ్డి నేడు శాసనసభలో త్రోసిపుచ్చారు

సత్యాగ్రహులపై లాఠీచార్జీ జరపటంమీద ఒక వాయిదా తీర్మానం, దేశ రక్షణచట్టం దుర్వినియోగపరచటంపై మరొక వాయిదా తీర్మానం అనుపుతించటమా, లేదా అని నిన్న శాసనసభలో చర్చ జరిగినవిషయం పాఠకులకు విదితమే.

విశాలాంధ్ర

పసలేని పాతవాదనలు

ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు సత్యాగ్రహంపై శాసనసభలో చేసిన ప్రకటనమాత్రం పాత పాతవాదనలను వల్లించటం మినహా సమస్య తీవ్రతను అర్థం చేసుకోవటానికి ఆయన ఏమాత్రమూ ప్రయత్నించటంలేదని స్పష్టమౌతుంది.

సత్యాగ్రహం ప్రారంభమై నెలరోజులైంది ఫిబ్రవరి 3న 18 కేంద్రాలలో 200 మందితో ప్రారంభమైన సత్యాగ్రహం, నేడు ప్రతిరోజూ 140 కి పైగా కేంద్రాలలో కొనసాగుతోంది ప్రతినిత్యమూ 6 వేలకు పైగా సత్యాగ్రహులు, వివిధ కేంద్రాలలో శాంతియుతంగా పికెటింగు చేస్తున్నారు తమ్యూనిస్టుపార్టీకి చెందినవారు మాత్రమేగాక, ప్రజాపార్టీ, సోషలిస్టు పార్టీలకు చెందినవారు, కాంగ్రెసు పార్టీకి చెందినవారు, ఏ పార్టీకి చెందనివారు సైతం పెక్కుమంది ఈ సత్యాగ్రహంలో పాల్గొంటున్నారు

ప్రతి కేంద్రంలోనూ వందల సంఖ్యలో రైతులూ, వ్యవసాయ కార్మికులూ, స్త్రీలూ తండోపతండాలుగా సత్యాగ్రహమూ, పికెటింగూ చేస్తుండగా వీరికి అండదండలిస్తూ వేలాది ప్రజాసీకమూ, పట్టణ కార్మిక వర్గమూ ప్రదర్శనలు జరుపుతున్నారు గ్రామాలనుండి ఆబాలగోపాలము, తరలివస్తున్నారు. వృద్ధరైతులు సైతం పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు.

ఆంధ్రదేశంలో ప్రతిజిల్లాకేంద్రంలోనూ, ప్రతి తాలూకా కేంద్రంలోనూ అనునిత్యమూ కనిపిస్తున్న దృశ్యమిది.

కాగా ఈ వాస్తవాన్ని మాట మాత్రం గుర్తించటానికే ముఖ్యమంత్రి నిరాకరిస్తున్నారు. "పోయిన పలుకుబడిని సంపాదించుకునే నిమిత్తం కమ్యూనిస్టులు ఈ ఉద్యమాన్ని ప్రారంభించారా"నిచొకదారు విమర్శలు చేస్తున్నారు

ముఖ్యమంత్రి హోదాను నిర్వహిస్తున్న వ్యక్తి అనదగ్గ మాటలు కావివి

అదనపు భూమిపన్ను రద్దుకు బంజర్ల పంపకానికి 1962 అక్టోబరులోనే సత్యాగ్రహం ప్రారంభం కావలసింది అఖిలపక్ష కార్యాచరణ సమితి ఏర్పడి అందుకు సన్నాహాలుకూడా జరిగాయి. కాగా భారత సరిహద్దులపై చైనాదాడితో నాడేర్పడిన అత్యవసర పరిస్థితి దృష్ట్యా సత్యాగ్రహ ఉద్యమాన్ని అఖిలపక్షకార్యాచరణసమితి ఆనాడు వాయిదావేసింది ఈ సంగతి ముఖ్యమంత్రికి తెలియనిదికాదే!

అత్యవసర పరిస్థితి సమయంలో వేసిన అదనపుపన్ను సర్ఛార్జీని, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలు రద్దు చేశాయి నిన్ననాగాక మొన్న మైసూరు ప్రభుత్వంకూడా రద్దుచేసింది, వీ హారులో నూ ప్రభుత్వం ఇట్టి ఆలోచనే చేస్తున్నట్లు వింటున్నాం.

కాగా వ్యవసాయాదాయం పెరుగుదలలో దాదాపు ఆఖరు స్థానంలో ఉండి భూమిపన్ను శాతంలో మాత్రం ఇతరరాష్ట్రాలన్నిటినీ తలదన్నుతున్న ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం అదనపు భూమిపన్ను రద్దుకు ప్రభుత్వం సిద్ధం కావటంలేదు

ఇతరరాష్ట్రాలు సర్ఛార్జీ మాత్రం విధించగా ఆంధ్ర ప్రభుత్వం యథావిధిగా చట్టమే చేసింది గదా, అని ముఖ్యమంత్రి చేసే వాదన అర్థరహితం

చట్టంచేసినమాట నిజమే. కాని కాంగ్రెసువాదులలో సైతం పెక్కుమంది పార్టీ క్రిమశిక్షణకు లోబడి



శ్రామిక ప్రజానీకం పోరాటంలో రెండవ దశను విజయవంతం చేయండి!

అ.భా.ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ పిలుపు

ప్రభుత్వప్రతినిధి వక్రభాష్యాలకు శ్రీ డాంగే సూటి సమాధానం

కార్మిక సంఘాల కార్యాచరణ సమితి పిలుపునందుకుని మూడు దశల పోరాటంలోని తొలి ఘట్టాన్ని విజయవంతంగా నిర్వహించిన భారత కార్మికవర్గాన్ని అభినందిస్తూ, రెండవదశపోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపునిస్తూ అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎ డాంగే ఫిబ్రవరి 24 వ తేదీన యీ ప్రకటన చేశారు.

అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రారంభించిన యీ ప్రతిఘట పోరాటాన్ని, వివిధ తైపాక్షిక నిర్ణయాలకూ, పారిశ్రామిక శాంతి తీర్మానానికి వ్యతిరేకమంటూ కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు చేసిన వ్యాఖ్యలను గూడా శ్రీ డాంగే యీ ప్రకటనలో నిశితంగా సమీక్షించారు.

ఆ ప్రకటనలో యీ క్రింది విధంగావుంది

అఖిల భారత కార్యాచరణ సమితి పిలుపునందుకుని ఫిబ్రవరి 20 – 22 తేదీల పెద్ద నిరాహార వ్రతాన్ని కొనసాగించిన వేలాది కార్మికులనూ, కార్యకర్తలనూ, అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ అభినందిస్తూవుంది. ఈ కార్యాచరణలో భాగస్వాములైన మహిళా కార్మికులను, ముఖ్యంగా బొంబాయి మహిళా కార్మికులను ఏ. ఐ. టి. యు. సి ప్రత్యేకంగా అభినందనలనుఅందజేస్తున్నది.

ఒక్క మద్రాసురాష్ట్రంలో మినహా దేశమంతటా, మూకందిన్నసహకారం మేరకు 50 వేలకుపైగా కార్మికులూ, కార్మిక సంఘాల కార్యకర్తలూ నిరాహార వ్రతం చేశారు (మద్రాసు రాష్ట్రంలో మార్చి నెలతో నిరాహారవ్రతం జరుగనున్నది). ఈ నిరాహారవ్రతం సాగిన మూడు రోజుల్లోనూ లక్షలాదికార్మికులూ సంఘీభావ ప్రదర్శనులుచేశారు వేలాది శ్రీ పురుషులు, యీఉద్యమ లక్ష్యాలకు తమ సహకరణను వెల్లడించారు.

కార్మిక వ్రజల ఈ దీక్షాదక్షతను, సమైక్యతా ప్రదర్శన ప్రభుత్వ నిర్లిప్తతను తొలగించి, ధరల అదుపుకు, ఆహారవస్తువులను జీవన వ్యయం నూచికలతో జతపర్చేటందుకు, మోస పూరితంగావున్న ఈ సూచికలను క్రమబద్ధంచేసే టందుకు టీ, కాఫీ,పొగాకులు, కినైన్, చక్కెర వంటి సాధారణ వ్రతాపీక్షణ చరిత్రవస్తువులపై ఎక్సైజు సుంకాలు తగ్గించేటందుకూ, ఆహార ధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వమే స్వయంగా చేపట్టేలా ఒప్పించేటందుకూ, వ్యాపార రాజకీయకరణకూ ప్రయత్నించ జేయగలదని భావిస్తున్నాం.

ఈ తొలిదశ పోరాటంలో పాల్గొన్న వేలాది కార్మికులు, కార్యకర్తలు, భారత కార్మికవర్గపు యీ నాటి మనోనైజానికీ, దృఢదీక్షకు తిరుగు లేని విధంగా ప్రతిబింబించాడు.

కార్మికశాఖ అపసవ్యపు వైఖరి

కార్మిక సంఘాలు జరిపిన యీ కార్యాచరణ (ఫిబ్రవరి 20–22 తేదీలలో నిరాహార వ్రతాలు) పారిశ్రామిక క్రమశిక్షణా నిబంధనలకీ, పారిశ్రామిక శాంతి తీర్మానానికీ విరుద్ధమని కార్మిక మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు వ్యాఖ్యానించారు. చట్టాలనూ, నిబంధనలనూ పర్లించడంతోగానీ, న్యాయశాస్త్ర సంబంధమైన సూక్ష్మ అంశాలను వెలికితీసి వ్యాఖ్యలు చేయడంద్వారానైనా సమస్యా పరిష్కారం జరుగకోదు వ్యాయశాస్త్ర దృష్ట్యా చూసిన ఆ నిబంధనల్లో ముందుగా తెలియజేయకుండా నిరాహార వ్రతాలవంటి కార్యాచరణకు పూనుకోరాదనిమాత్రమేవుంది

20–22 తేదీలలో జరిగిన నిరాహార వ్రతాల గురించి చాలాముందుగానే ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది. కాగా, ఆ విషయంలో యెవర్నీ ఆశ్చర్య తకితుల్నిచేసే సమస్య అంటూ లేనేలేదు.

తప్పుడు వాదనలు

నిరాహార వ్రతాలకు వ్యతిరేకంగా కైపాక్షిక ఒప్పంద మేదో ఒకటి వున్నట్లు ఆ ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు. అలాంటి ఒకప్రతిపాదనను ఒక సందర్భంలో ప్రభుత్వం కార్మిక సంఘాల ముందుకు తెచ్చినమాట నిజమే ఆ ప్రతిపాదనకు ఎ. ఐ. టి. యు. సి. మాత్రమే గాక, మిగతా కేంద్ర కార్మిక సంస్థలు గూడా సమ్మతించవేకపోయాయి

ఇక పారిశ్రామిక శాంతి తీర్మానం దృష్ట్యా, ఆయన ప్రస్తుతం కార్మికవర్గం జరుపుతున్న ఆందోళనకు అభ్యంతరం చెబుతున్నారు జీవితావసర వస్తువుల ధరలను పెరిగిపోకుండా అదుపులో వుంచవలసిన బాధ్యత యజమానులూ, ప్రభుత్వమూ వహించాలని ఆ తీర్మానం స్పష్టంగా నిర్దేశించింది. అయినా, 1963 వ సంవత్సరం జనవరి డిసెంబర్ మాసాల మధ్య జీవన వ్యయ సూచికలలో 40 పాయింట్లు పెరుగుదల తలెత్తింది. ఈ పెరుగుదల ప్రభుత్వ వైఖరి వల్లనే వెల్లడైంది కాగా అత్యవసర పరిస్థితి పేరుతో అపారమైన అధికారాలను చేజిక్కించుకున్న ప్రభుత్వం ధరల నదుపులోపెట్టే విషయంలోగాని, సాధారణ ప్రజానీకానికి కనీస సౌకర్యాలు కల్పించే విషయంలోగాని యీ లాంటి ఆందోళనకు పూనుకోవడం తగదని గూడా ప్రభుత్వ ప్రతినిధి తమ ప్రకటనలో ధ్వనింపజేశారు, ధరలను అదుపులో వుంచడం నిజవేతనాల స్థాయిపడిపోకుండా చూడటం అనేవి రెండూ, పారిశ్రామిక శాంతి తీర్మానంలోని కీలకమైన అంశాలని మాత్రం చెప్పవలసిన పని పోతుంది.

ఈ మొత్తం సమస్యకు చాలా విస్తారమైన జాతీయ ప్రాముఖ్యత కలదనేవిషయం విస్మరించరాదంటూ, వైతిక విలువలగురించి నిజంధనల గురించి ధర్మవన్నాలు చెప్పేవారు తమ స్వీయ ఆవరణ గురించి కొన్ని అత్యవిమర్శ చేసుకోవడంమేలు. సాధారణ వినిమయ వస్తువుల ధరలు పెంచి, అక్రమమైన వస్తుల ధారాలు మోసు, జీవన వ్యయ సూచికలను తారుమారు చేసి ప్రజల జీవితాలను దుర్భరంచేసింది తామే పని వారు మరచిపోవడం తగదు

ధరల తగ్గింపుకోసం, అక్రమ వస్తుల నిల్వలు వెలికితీయడంకోసం ప్రభుత్వ యంత్రాంగం తలపెట్టిన దాడులు ఆశించిన ఫలితాలనివ్వలేదు. ఈ విషయంలో ప్రభుత్వం తనంతట తానుగా యేమీ చేయలేదు. ప్రజలు, ప్రత్యేకించి కార్మికులు ఈ విషయంలో చొరవ తీసుకుని ప్రభుత్వానికి సహకరించాలని ప్రభుత్వం కోరింది. ఈ విధంగా ప్రభుత్వం తన బాధ్యతలనుంచి తప్పుకోజూస్తున్నది.

ధరల పెరుగుదల వలితంగా కార్మికులకు కలిగే కష్టనిష్ఠూరాలూ, నిజవేతనాలస్థాయిపడిపోవడంవంటిసమస్యలు పారిశ్రామిక సంబంధాల పరిధిలోనికి రావనీ, అందుకని ఆ సమస్యలపైన యీ లాంటి ఆందోళనకు పూనుకోవడం తగదనీ గూడా ప్రభుత్వ ప్రతినిధి తమ ప్రకటనలో ధ్వనింపజేశారు, ధరలను అదుపులో వుంచడం నిజవేతనాల స్థాయిపడిపోకుండా చూడటం అనేవి రెండూ, పారిశ్రామిక శాంతి తీర్మానంలోని కీలకమైన అంశాలని మాత్రం చెప్పవలసిన పని పోతుంది.

ఈ మొత్తం సమస్యకు చాలా విస్తారమైన జాతీయ ప్రాముఖ్యత కలదనేవిషయం విస్మరించరాదంటూ, వైతిక విలువలగురించి నిజంధనల గురించి ధర్మవన్నాలు చెప్పేవారు తమ స్వీయ ఆవరణ గురించి కొన్ని అత్యవిమర్శ చేసుకోవడంమేలు. సాధారణ వినిమయ వస్తువుల ధరలు పెంచి, అక్రమమైన వస్తుల ధారాలు మోసు, జీవన వ్యయ సూచికలను తారుమారు చేసి ప్రజల జీవితాలను దుర్భరంచేసింది తామే పని వారు మరచిపోవడం తగదు

ధరల తగ్గింపుకోసం, అక్రమ వస్తుల నిల్వలు వెలికితీయడంకోసం ప్రభుత్వ యంత్రాంగం తలపెట్టిన దాడులు ఆశించిన ఫలితాలనివ్వలేదు. ఈ విషయంలో ప్రభుత్వం తనంతట తానుగా యేమీ చేయలేదు. ప్రజలు, ప్రత్యేకించి కార్మికులు ఈ విషయంలో చొరవ తీసుకుని ప్రభుత్వానికి సహకరించాలని ప్రభుత్వం కోరింది. ఈ విధంగా ప్రభుత్వం తన బాధ్యతలనుంచి తప్పుకోజూస్తున్నది.



హైదరాబాదులో కార్మిక నాయకుల నిరాహార దీక్షానంతరం జరిగిన బహిరంగసభాధ్యక్ష వర్గం దీక్ష పాగించిన కార్మిక కార్యకర్తలకు పళాపేదికపై బానసత్ర ప్రతిమక నాయకులు శ్రీ సుందరయ్యగారు, ఎ. ఐ. టి. యు. సి. నాయకులు శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డిగారు మొదలగు వాయిన్నారు.

రెండవదశ పోరాటం

వివిధ కేంద్ర సంస్థలకు చెందిన కార్మిక సంఘాలన్నీ, కార్మికులనూ, దేశవ్యాపిత మహోద్యమంలోనిరెండవ ఘట్టానికి సిద్ధంకావాలని అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ పిలుస్తూ వుంది. మార్చి 7 వ తేదీన అన్ని ఫ్యాక్టరీలముందు, వివిధ పారిశ్రామిక సంస్థలముందూ, వివి ప్రారంభించే సమయానికి ముందూ పనిపూర్తి అయిన తరువాత సామూహిక ప్రదర్శనలు జరపాలనీ, అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ప్రతిపాదించిన 11 సూత్రాల ప్రణాళికలోని కోర్కెలను ప్రతిధ్వనించాలనీ విజ్ఞప్తి చేస్తున్నాను

ప్రసంగాలూ, ధర్మవన్నాలూ, కార్మికులపై సాగించే బెదిరింపుచర్య సమస్యలను పరిష్కరించడానికి తోడ్పడవని హెచ్చరిస్తున్నాను.

జి. టి. యల్ కంపెనీ కార్యకర్తల నిరశనదీక్ష

12 మంది పాతకార్మికులకు పనులివ్వనందుకు

గుంటూరు, మార్చి 1

స్థానిక జి. టి. యల్ పొగాకు కంపెనీని అద్దెకు తీసుకున్న ఆర్డెంట్లి ఆండ్ మిట్టల్లి కంపెనివారు, పాత కార్మికులలో ఎన్నెండు మందిపై కక్షగట్టి వారిని ఎన్నుల్లో పెట్టుకోవడానికి నిరాకరిస్తున్నందుకు నిరసనగా, ముగ్గురు ఉద్యోగులు ఫిబ్రవరి 25 వ తేదీ నుండి నిరాహార దీక్షచేస్తున్నారు

మిగతా పాత కార్మికులందర్నీ పనుల్లో పెట్టుకొన్న మేనేజమెంటువారు, యీఎన్నెండు మంది విషయంలో వివక్ష చూపడం వివిత్రంగా వుంది. కంపెనీని అద్దెకిచ్చి పోవడానికి ముందు కంపెనీ తాము చేయగల్గిన దేమీ లేకనే జి. టి. యల్. కంపెనీవారి వాదన కూడా ఆసందర్భంగా వుంది.

ఈకార్మికులకు వెంటనే న్యాయం చేకూర్చే విధంగా తక్షణ తీసుకోవడం ద్వారా, నిరాహార వ్రతం పూనిన, వారి తోటి కార్మికులను దీక్ష విరమణ చేయించవలసిందిగా కార్మిక శాఖ అధికారులకు విజ్ఞప్తి చేస్తూ, ఆంధ్ర మున్సిపల్ అండ్ కోఆర్డ్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఒక ప్రకటన చేశారు.

భారత కార్మికోద్యమంలో నూతన శకారంభం; అపూర్వ చైతన్యం

1962 లో భారతదేశ ఎరిహద్దుపై చైనా దాడి అనంతరం, దేశరక్షణ, అభివృద్ధి కార్యక్రమాల పేరులో భారతజాతి యావన్మందిపైన ప్రభుత్వం మితిలేని భారాలను మోపింది ఇది తప్పనిసరి చెప్పేవారి గొంతులు నొక్కడానికి అత్యయిక ఎరిస్థితి పేరు సుసమాగించింది తత్ఫలితంగా భారత ప్రజానీకం నిడుక్కునా వాతావరణంలోఉన్న తరుణంలో భారత కార్మిక వరంయొక్క ప్రధాన కేంద్రసంస్థ అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్మికవర్గ పార్టీ అయిన భారత కమ్యూనిస్టుపార్టీతో ప్రభుత్వం అవలంబిస్తున్న అభివృద్ధి నిరోధక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమరరంగంలోదానికి నేటి ఎరిస్థితులు తనుగుణ్యమైన కార్యక్రమాన్నిచ్చి ఒక పెద్ద ఉద్యమాన్ని నడపడం జరిగింది.

దీనితో భారత కార్మికోద్యమ చరిత్రలో సూతనాధ్యాయం ప్రారంభమయింది. 1963 ఆగస్టు సెప్టెంబరులలో మహావిజ్ఞాపనత్రంపై సంతకాలతో ప్రారంభమయిన ఉద్యమం అనాటికానాడు ముందుకు సాగుతోంది. 63 సెప్టెంబరు 18న పార్లమెంటు భవనం ముందు మహావిజ్ఞాపన పత్రం సమర్పించే సమయంలో 2 లక్షలమందితో అపూర్వ ప్రదర్శనం జరిగింది దానిలో ఆంధ్రనుండి వివిధ తరగతుల వారు 500 మంది పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భారత కార్మికోద్యమం అగ్రగామి పాత్ర నెరవేర్చింది శ్రీ కార్యక్రమాలద్వారా నిర్బంధ పొదుపు నెలకు రు 300/-లోపు జీతాళ్ళకు తొలగించడం, బలగపు కంట్రోలు ఆర్డర్లు ఎదలింపు సాధించ జరిగింది శబ్దాలయ ప్రత్యేక ప్రాముఖ్యత ఉన్నది.

ఈ పైన తెల్పిన కార్యక్రమం అనంతరం జాతీయ కోర్కెల సాధనకు అవసరమగు కార్యక్రమాన్ని రూపొందించే నిమిత్తం బొంబాయిలో భారత ట్రేడ్ యూనియన్‌ల ప్రత్యేక మహాసభ 1963 డిశంబరులో జరిగింది.

ఢిల్లీ ప్రదర్శనతో ఇచ్చిన ఈ పులో బొంబాయి కార్మిక మహాసభకు సాధారణ మహాసభకన్న ఎక్కువ మంది ప్రతినిధులు హాజరయినారు. ఆంధ్ర నుండే 99 మంది కార్మిక ప్రతినిధులు హాజరయినారు. ఆపట దేశ వ్యాపిత కార్యక్రమం నిర్ణయించి, అమలు జరిపించడానికి కార్యాచరణ కమిటీని ఎన్నుకున్నారు

ఈ కార్యాచరణ కమిటీ 1964 ఫిబ్రవరి 4 వ తేదీని హైదరాబాదులో సమావేశమయి

దశమ చేనేత సప్తాహోత్సవాల సందర్భంగా ఆంధ్రదేశ చేనేత సహకారసంఘంవారి ప్రదర్శనాలయానికి ప్రారంభోత్సవం చేస్తున్న సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ ఎం. పి. కదియప్పగారు, సభలను ప్రారంభిస్తూన్న పరిశ్రమల మంత్రి శ్రీ ఎం. ఎస్. లక్ష్మీసరసయ్యగారు మాట్లాడుతున్నారు.

నేడు చేనేత పరిశ్రమకు ఐక్యఉద్యమం అవసరం

ఆంధ్ర ప్రదేశ్‌లో వ్యవసాయము తర్వాత ఇతర పరిశ్రమలలో – ము ఖ్యమైన కుటీర పరిశ్రమలలో, చేనేత పరిశ్రమ అతి ముఖ్యమైనది. ఈ పరిశ్రమలో ప్రభుత్వ నివేదికల ఆధార ప్రకారంగా 6 లక్షలకుపైగా చేనేత మగ్గములు వస్త్రోత్పత్తి చేయుచున్నవి. ఈ పరిశ్రమపైన ఆధారపడి జీవించేవారిసంఖ్య ఇంచుమించు 30 లక్షలకన్నాగా ఉంటుంది.

ఈ పరిశ్రమకు కావలసిన ముడి పదార్థములు నూలు, రంగు రసాయనములు, ఆర్టిస్టిక్ సిల్కు ఇత్యాది వాటికొరకు పెట్టుబడిదారుల మరియు కార్ఖానాదారుల దయా దాక్షిణ్యము పైన ఆధారపడియున్న సంగతి అందరికీ బాగా తెలుసు. వీరి అక్రమ పద్ధతులను అంతానికి ఎన్నియో ప్రయత్నములు చేసినప్పటికిన్ని అందులో యశస్సి కానందున విధిలేక సహకార క్షేత్రములో ఇంచుమించు 18 స్పిన్నింగ్ మిల్లులు స్థాపించే నిర్ణయము ప్రభుత్వానికి తీసుకోవలసి వచ్చినది.

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో స్వార్థ పరవర్గాలు జీవన అవసర వస్తువులు ధాన్యము వంటివారు, కిరోసిన్ ఆయిల్ వస్త్రములు, చాలా ధరలు విపరీతంగాపెంచి అమ్మకాలకొరకు సామాన్య ప్రజానీకము జీవనము గడుపుకోవటము కష్టతరము చేశాయి. అనాటి బ్రిటిష్ ప్రభుత్వము కూడా సైపర్లాసు కాపాడే ప్రభుత్వము కాబట్టి, కన్నులు మూసుకొని నెమ్మదిగా కూర్చుని ఉంది. ఇట్టి క్లిష్ట పరిస్థితిలోభారత దేశములో యున్న అత్యుదయ కాముకులు కష్ట జీవుల హితముకొరకు, కార్మికవర్గము నాయకత్వాన అప్పటి ఎరిపాలనకు వ్యతిరేకముగా మరియు దొంగ మార్కెట్‌లకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున దేశవ్యాపిత పోరాటము జరుపుదలచేసింది. ఈ ప్రజా పోరాటానికి తట్టుకోలేక అనాటి రాజ్యపాలకులు విధిలేక ప్రజాపోరాటానికి లొంగి, ధాన్యము, వంచదార, ఇత్యాదిపైన కంట్రోల్ విధించి సమంగా ఎంపిజీ ఎద్దతులను అమలులో పెట్టవలసి వచ్చింది. 1945లో సూచి మరియు మిల్లు వస్త్రములపైనకూడా కంట్రోల్ వచ్చింది. దాని ఫలితముగానే చేనేతఎరిశ్రమలో పనిచేసే వారికి వెల ఒక్కంటికి మగ్గానికి సరిపోవునంత సూలు సరఫరా చేసే బాధ్యతను ఆనాటి ప్రభుత్వం గుర్తించనూ లేదు, మరియు "మూలిగే నక్కపైన తాటికాయ ఎట్లుగా ఈ కంట్రోలు సూలు సరఫరాచేసే బాధ్యతను కూడా అక్కడక్కడ ఇంతకుపూర్వం పైకేటు సూలు అమ్మకందారులకు మరియు స్థానిక హన్డ్లర్ వీపర్లకు అప్పజెప్పబడి యుండింది అందుచే పై వారలు విపరీతంగా పెంచి అమ్మకాలకొరకు ప్రజానీకము జీవనము గడుపుకోవటము కష్టతరము చేశాయి. అనాటి బ్రిటిష్ ప్రభుత్వము కూడా పైపర్లాసు కాపాడే ప్రభుత్వము కాబట్టి, కన్నులు మూసుకొని నెమ్మదిగా కూర్చుని ఉంది. ఇట్టి క్లిష్ట పరిస్థితిలోభారత దేశములో యున్న అత్యుదయ కాముకులు కష్ట జీవుల హితముకొరకు, కార్మికవర్గము నాయకత్వాన అప్పటి ఎరిపాలనకు వ్యతిరేకముగా మరియు దొంగ మార్కెట్‌లకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున దేశవ్యాపిత పోరాటము జరుపుదలచేసింది. ఈ ప్రజా పోరాటానికి లొంగి, ధాన్యము, వంచదార, ఇత్యాదిపైన కంట్రోల్ విధించి సమంగా ఎంపిజీ ఎద్దతులను అమలులో పెట్టవలసి వచ్చింది. 1945లో సూచి మరియు మిల్లు వస్త్రములపైనకూడా కంట్రోల్ వచ్చింది. దాని ఫలితముగానే చేనేతఎరిశ్రమలో పనిచేసే వారికి వెల ఒక్కంటికి మగ్గానికి సరిపోవునంత సూలు సరఫరా చేసే బాధ్యతను ఆనాటి ప్రభుత్వం గుర్తించనూ లేదు, మరియు "మూలిగే నక్కపైన తాటికాయ ఎట్లుగా ఈ కంట్రోలు సూలు సరఫరాచేసే బాధ్యతను కూడా అక్కడక్కడ ఇంతకుపూర్వం పైకేటు సూలు అమ్మకందారులకు మరియు స్థానిక హన్డ్లర్ వీపర్లకు అప్పజెప్పబడి యుండింది అందుచే పై వారలు విపరీతంగా పెంచి అమ్మకాలకొరకు ప్రజానీకము జీవనము గడుపుకోవటము కష్టతరము చేశాయి. అనాటి బ్రిటిష్ ప్రభుత్వము కూడా పైపర్లాసు కాపాడే ప్రభుత్వము కాబట్టి, కన్నులు మూసుకొని నెమ్మదిగా కూర్చుని ఉంది. ఇట్టి క్లిష్ట పరిస్థితిలోభారత దేశములో యున్న అత్యుదయ కాముకులు కష్ట జీవుల హితముకొరకు, కార్మికవర్గము నాయకత్వాన అప్పటి ఎరిపాలనకు వ్యతిరేకముగా మరియు దొంగ మార్కెట్‌లకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున దేశవ్యాపిత పోరాటము జరుపుదలచేసింది. ఈ ప్రజా పోరాటానికి లొంగి, ధాన్యము, వంచదార, ఇత్యాదిపైన కంట్రోల్ విధించి సమంగా ఎంపిజీ ఎద్దతులను అమలులో పెట్టవలసి వచ్చింది. 1945లో సూచి మరియు మిల్లు వస్త్రములపైనకూడా కంట్రోల్ వచ్చింది. దాని ఫలితముగానే చేనేతఎరిశ్రమలో పనిచేసే వారికి వెల ఒక్కంటికి మగ్గానికి సరిపోవునంత సూలు సరఫరా చేసే బాధ్యతను ఆనాటి ప్రభుత్వం గుర్తించనూ లేదు, మరియు "మూలిగే నక్కపైన తాటికాయ ఎట్లుగా

- వేతనాల పెచ్చింపు.
- పన్నుల తగ్గింపు.
- బ్యాంకుల జాతీయకరణ.

ఈకోర్కెల సాధనకోసం జరుగుతున్న త్రిదశ పోరాటంలో రెండవ ఘట్టం.

మార్చి 7 న అన్ని ఫ్యాక్టరీల ముందు, కార్యాలయాల ముందు, 15 నిముషాల సామూహిక ప్రదర్శనలు జరపండి!

శ్రీ జొశ్యభట్ల సత్యనారాయణ

(ఏ. పి. జి. యు. సి. కార్యదర్శి)

ఆంధ్రప్రదేశ్‌నుండి రావలసి కార్యకర్తలు సమితి నిర్ణయించింది కూడా.

అయితే యీ కార్యక్రమాల ప్రత్యేకత యేమిటి?

భారత కార్మికవర్గం యీ రోజున తీవ్ర సంక్షుభ్ధమైవారి, దేశవ్యాపిత కార్యక్రమాలూ యింతవరకెన్నడూ తీసుకొనలేదు. ఇంతవరకు ఏ ఫ్యాక్టరికి, లేక ఏ సంస్థకు సంబంధించిన సమస్యలపైన ఆ ఫ్యాక్టరీ, లేక ఆ సంస్థలోని కార్మికులు మాత్రమే పోరాడుతూ వుండేవారు. 1947 లో భారతదేశంలోని కార్మికవర్గం వివిధ కేంద్ర సంస్థలలోనికి చీల్చబడిన పిమ్మట పోరాటాలకు మరీ పరిమితులు ఏర్పడ్డాయి. అనంతరం కార్మికపక్ష ఐక్యతకుఅఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అవిరళ కృషివలితంగా ఏర్పడ్డ ఎరిశ్రమవారీ కార్మిక ఫెడరేషన్ల నిర్మాణం తోడ్పడుతూ యీ మధ్యనే, పరిశ్రమవారీ కోర్కెలపై ఆయా పరిశ్రమల్లోనున్న కార్మికులంతా రాష్ట్రవ్యాప్తంగానూ, దేశవ్యాప్తంగానూ పోరాటాలు సాగించడంకూడా ప్రారంభమయింది. అంతేగాని, వివిధ పరిశ్రమల వృత్తులలోని ప్రాంతాలంతా అందరికీ సంబంధించిన ఒకే కోర్కెపై రాష్ట్రవ్యాప్తంగానూ, దేశవ్యాప్తంగానూ పోరాడే పరిస్థితి భారత కార్మికవర్గంలో నేటివరకులేదు.

నేడు భారత కార్మికవర్గం తీసుకున్న యీ సూతనకార్యక్రమంతో ఓకవిధమైన సమస్యలు, కోర్కెలపై దేశవ్యాప్త కార్యాచరణ ప్రారంభమైంది. ఇదే నేటి కార్యక్రమ ప్రత్యేకత.

కొత్త చైతన్యం

ఈ కార్యక్రమంతో దేశమందలి కార్మికవర్గంలో మానస చైతన్యం కలిగింది. అది కార్మికవర్గ ఐక్యతకు పునాదులు వేస్తోంది. ఏ ప్రాంతంలోనున్నా, ఏ మూలనున్న, పాశ్చాత్యలలో ఉన్నా కార్మికులు ఒంటరిగా లేరనే అభిప్రాయాన్ని కార్మికులలో యీకార్యక్రమం కలిగిస్తోంది.

మహోన్నత ప్రత్యేక యేమంటే, యీ కార్యక్రమం కేవలం కార్మికుల కోర్కెల సాధనకు

(మిగతా 6 వ పేజీలో)

జేయింజనీరింగ్ కార్మికుల వీరోచిత సమ్మె పోరాటం

లాభాలు లేవని వాపోయే కంపెనీ యజమానుల లొగుట్టు

దేశీయ గుత్తపెట్టుబడి దారుల కుటుంబాలలో ఒకటైన లాలా శ్రీరాంగారి కుటుంబీకులకు చెందిన జే యింజనీరింగ్ (కలకత్తా)లోని కార్మికులు 7,000 మంది తమ బోనస్, గ్రాచ్యుటీ, వేతనాల పెంపుదల, అధిక ధరల అలవెన్సు, యితర యూనియన్ హక్కుల కోసం 1963 డిశంబర్ 17వ తేదీ నుండి నిరవధికంగా సమ్మె చేస్తున్నారు

దేశంలోని ఒక పెద్ద గుత్త పరిశ్రమ అధికార ప్రాబల్యాన్నీ, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్నీ ఎరిసి, దమన విధానాన్ని ప్రతిఘటించి యింతటి సుదీర్ఘమైన, వీరోచిత సమ్మె పోరాటాన్ని నిర్వహిస్తున్న ఆ కార్మికులకు తమ సంఘీభావాన్ని తెలియజేయవలసిందిగాకోరుతూ, ప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు యీ వారం ఆంధ్ర కార్మిక పర్గానికి విజ్ఞప్తి చేసింది.

(ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, యీ బడాపెట్టుబడిదారీ పరిశ్రమకు ఎంబండించిన వాస్తవాంశాలు తెలియజేసే కొంత సహాచారాన్ని ఈ క్రింద యిస్తున్నాం పం॥)

యజమానుల కుంటివాదనలు

తమ పరిశ్రమలో లాభాలేటు లాలా తక్కువగా వుందనీ, యితర పరిశ్రమలతో పోల్చితే తమ కంపెనీలో పనిచేసే కార్మికులకు అత్యధిక వేతన మిస్తున్నామనీ, కార్మిక యూనియన్ నాయకత్వం తమతో సంప్రతింపులకు నిరాకరిస్తూ, సమ్మెకు దిగిందనేది యజమానుల వాదనల సారాంశం.

ఆర్థికస్థితి–లాభాలు

ఈనాడు యీకంపెనీలో వాటాలరూపంలో వున్న మూలధనం మొత్తం 2 కోట్ల ఒక లక్ష 57 వేల రూపాయలు. ఇందులో బోనస్ వాటాల రూపంలో (అంటే లాభాలను వాటాలుగా మార్చిన మొత్తం) 45 లక్షల 75 వేల రూపాయలు కూడా చేరివుంది అంటే వాస్తవంగా కంపెనీ వాటాల రూపంలో చెల్సిన పెట్టుబడి ఒక కోటి 56 లక్షల రూపాయలు మాత్రమే.

గత ఆరేండ్ల కాలంలోనూ యీపెట్టుబడిపై యజమానులు 102 శాతం అంటే యేటేటా సగటున 17 శాతం లాభాలు తీశారు.

అంతేకాదు 1963 మార్చి సంవత్సరాంతానికి యీ కంపెనీకి ఒక కోటి 67 లక్షల రూపాయల రిజర్వ్ నిధులున్నాయి.

ఈ కంపెనీలో తయారయ్యే నవకుల విరుదలకోసం లాలాగారి కుటుంబీకులే ఒక బినామీ కంపెనీని ఏర్పాటుచేసుకున్నారు. అంటే అమ్మకంపై వచ్చే కమిషన్‌గూడా యీ కుటుంబానికే చెందుతూవుంది

ఈ అమ్మకం కంపెనీ ద్వారా నవకులను విరుదలచేసి ఎంతపెద్దగా లాభాలు తీశారో యీ పట్టిక చూడండి.

సం॥	అమ్మిన ఎరుపు ఖరీదు	కమిషన్
1960–61	రు 8 కోట్ల 57 లక్షలు	రు. ఒకకోటి 42 లక్షలు
1962–63	రు. 13 కోట్ల 3 లక్షలు	రు 2 కోట్ల 59 లక్షలు

ఈ కంపెనీ మేనేజింగ్ ఏజంట్ మహాశయ, ధాకాయన గత ఆరేండ్లలోనూ 80 లక్షల 64 వేల రూపాయలు కమిషన్ తీసుకున్నారు.

ఉత్పత్తి పెరుగుదల

1962–63 సంవత్సరంలో ఈ కంపెనీ తయారు చేసే గుట్టు మించిన్లక్ష్యత్తి 20 శాతం పెరిగింది, వీటి ఆమ్మకం గూడా 1¼ కోట్ల రూపాయలకు పైగా పెరిగింది.

కార్మికుల నైపుణ్యమూ (ఏపిసెన్సీ)కి ఉత్పాదకశక్తి పెరిగాయి. గుట్టు యంత్రాల ఉత్పత్తి విషయంలో యీ కంపెనీ అనేక యూరపియన్ దేశాలతో పోటీ చేయగల్గుతికి చేరుకొంది.

ఈకంపెనీ ఆధ్వర్యానే తయారయ్యే విద్యుత్ శక్తితో నడిచే వంద పరిశ్రమలో తలసరి ఒక్కొక్క కార్మికుడు 80 వంధాలను ఉత్పత్తి చేస్తున్నాడు.

ఉత్పత్తిలాభాలు, ఉత్పాదకశక్తి అన్నీ పెరుగుతున్నా కార్మికులకు మాత్రం శూన్య హస్తమే మూపుతున్నాడు.

1963 సంవత్సరంలో కార్మికులు కీప్పే పూజాబోనస్, క్రితంసంవత్సరంకంటె మూడో పంతు తగ్గించారు.

లభాల బోనస్ తరుగుదల

కంపెనీ లాభాలు పెరుగుతున్నా,కార్మికులకు యిచ్చే వార్షికబోనస్ యేటేటా తరిగిపోతానే వుంది.

సం॥	బోనస్(మూలవేతనంపై)
1959–60	4 నెలల 7 రోజులు
1960–61	4 నెలలు
1961–62	3 నెలల 12 రోజులు
1962–63	2 నెలల 5 రోజులు

వేతనాలు

1963 సంవత్సరంలో మధ్యతరగతి యింజనీరింగ్ ఎరిశ్రమకు ట్రిబ్యునల్ యిచ్చిన వేతనాలనే యీనాటికి యిస్తున్నాయి.

ఈ వాస్తవాల్నించిని మధ్యవర్తిత్వం జేయింజనీరింగ్ యజమానులు వచ్చిపెరెంగాల్ తొలగింపు మొదలైన కార్మిక ప్రజానీకం పాల్గొన్న మహోద్యమానికి నాయకత్వం వహించడానికీ, క్రామిక ప్రజల పక్షానే నిలిచివుండటానికీ వీ. ఐ టీ. యు సి కృతనిశ్చయమై వుండనే విషయాన్ని మరోసారి స్పష్టీకరించుతున్నాను. పారిశ్రామిక ప్రజల, కార్మికుల జీవిత పరిస్థితులు దుర్భరమై పోవడాన్నాయి కొద్దిమంది గుత్త వ్యాపారులనూ, నిర్వాహకులనూ, నిరంకుశ ప్రభుత్వోద్యోగులను కోట్లాది శ్రామిక ప్రజానీకపు జీవితాలతో చెలగాటమాడనివ్వడం అసంభవం

రెండవదశ పోరాటం

వివిధ కేంద్ర సంస్థలకు చెందిన కార్మిక సంఘాలన్నీ, కార్మికులనూ, దేశవ్యాపిత మహోద్యమంలోనిరెండవ ఘట్టానికి సిద్ధంకావాలని అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రె

రేడియో

శుక్రవారం, మార్చి 6
శక 1885 ఫాల్గుణ 16

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం 6-30 సుప్రభాతం. కార్యక్రమ వివరణ: 6-40 ఆం. వా. 6-45 దేవీ స్తుతి 6-55 భగవద్గీత-అ-షెరిప్ 7-00 తె. వా. 7-15 వి రిలే. 7-40 విశాఖసంగీతం. 7-45 ఖయాల్. 8-00 ఆం.వా: 8-15 లలిత సంగీతం 8-30 గాత్రసంగీతం. 9-00 వార్తా పఠనం-మాదవ, సమాప్తి.

మధ్యాహ్నం: 11-40 వి. రిలే 12-10 మూగ పాఠాలలకు ఉర్దూ 12-30 వి రిలే. 1.00 వి రిలే 1-40 ఆం వా. 1-50 తె. వా. 2-00 హై. వి. వలె 2-10 ఉ. వా. 2-30 సమాప్తి.

సాయంత్రం: 6.00 స్థానిక ప్రసకపలు. 6.05 ప్రాం. వా. 6-15 ప్రస్తుతాంశం: 6-20 మరాతీ శ్రోతలకు. 7-00 తె. వా: 7-15 నాట. ఖ్వాలి. 7.30 హై వి వలె. 7-45 కర్ణాటక సంగీత కచేరీ- మ రిలే. 8-50 ఈ రోజు పార్లమెంట్ సమీక్ష: 8.55 ప్రస్తుతాంశం. 9-00 ఆం వా. 9-15 ఉ వా. 9-30 కలత నిద్ర- నాటిక 9-45 ఖయాల్. 10-30 ఆం వా: 10-35 సమాప్తి - జనగణమన.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం. కార్యక్రమ వివరణ: 6-40 ఆం. వా. 6-45 దేవీ స్తుతి 6-55 భగవద్గీత-అ-షెరిప్ 7-00 తె. వా. 7-15 వి రిలే. 7-40 విశాఖసంగీతం. 7-45 ఖయాల్. 8-00 ఆం.వా: 8-15 లలిత సంగీతం 8-30 గాత్రసంగీతం. 9-00 వార్తా పఠనం-మాదవ, సమాప్తి.

మధ్యాహ్నం: 11-40 వి. రిలే 12-10 మూగ పాఠాలకు ఉర్దూ 12-30 వి రిలే. 1.00 వి రిలే 1-40 ఆం వా. 1-50 తె. వా. 2-00 హై. వి. వలె 2-10 ఉ. వా. 2-30 సమాప్తి.

సాయంత్రం: 6.00 స్థానిక ప్రసకపలు. 6.05 ప్రాం. వా. 6-15 ప్రస్తుతాంశం: 6-20 మరాతీ శ్రోతలకు. 7-00 తె. వా: 7-15 నాట. ఖ్వాలి. 7.30 హై వి వలె. 7-45 కర్ణాటక సంగీత కచేరీ- మ రిలే. 8-50 ఈ రోజు పార్లమెంట్ సమీక్ష: 8.55 ప్రస్తుతాంశం. 9-00 ఆం వా. 9-15 ఉ వా. 9-30 కలత నిద్ర- నాటిక 9-45 ఖయాల్. 10-30 ఆం వా: 10-35 సమాప్తి - జనగణమన.

హైదరాబాద్-బి

కడప

202.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

మాయంత్రం 6.00 నుండి రాత్రి 9-30 వరకు

89.42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై. ఎ. వలె 7.45 సమాప్తి.

49.02 మీ (4990 కిలోసై)

8.00 హై ఎ వలె 9-00 సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)
[హైదరాబాద్ మాత్రమే]

మధ్యాహ్నం: 11-40 హై ఎ. వలె. 12-10 నాదస్వరం 12-30 హై. ఎ. వలె 2-00 నాదస్వరం, 2-30 సమాప్తి.

సాయంత్రం 6-00 హై ఎ.వలె. 6-20 గ్రామస్థులకు: 7-00 తె వా 7-15 గ్రామస్థులకు 7-30 జయభేరి రూపకం - మ. రిలే. 7-45 హై ఎ.వలె. 9-15 ఆంగ్లమున: 9-25 విరామ సంగీతం 9-30 హై ఎ. వలె. 9-45 గాత్ర సంగీతం. 10-35 సమాప్తి-జనగణమన

మద్రాస్-బి

211.3 ఎ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

ఉదయం 6-40 ఆం. వా. 6-45 మంగళ గానం 7-00 తె. వా. 7-15 సంగీతమంజరి: 7-30 నాదస్వరం- తి. రిలే 8-00 ఆం. వా: 8-15 ఎమాస్తి

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

మధ్యాహ్నం 12-00 కార్మికులకు. 12-30 మూగ పాఠశాలలకు- రమణం 1-00 శ్రీలత 1-30 ఆం వా: 1.40 గీతమంజరి 1-50 తె వా 2-00 మధురగీతం. 2-10 ఉ॥ పాఠశాలలకు. 2-40 సంమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

సాయంత్రం 5-30 పాశ్చాత్య సంగీతం 6-00 ఆం. వా 6-05 ప ఎ వలె. 6-20 వాతావరణ సూచన. స్థానిక ప్రసకపలు (ఆంగ్లం) 6-30 కార్యక్రమ వివరణ తమిళం 6-35 మైసూరు ఎమ్ కృష్ణమూర్తి. 7-00 తె వా. 7-15 సంగీతమాల 7-30 జయభేరి రూపకం-తెలుగు 7-45 టి బృందం. టి ముక్త 8-50 ఈ రోజు పార్లమెంటు సమీక్ష: 8.55 ప్రస్తుతాంశం 9-00 ఆం. వా 9-15 ఆంగ్లమున 9-30 ఆంగ్ల ప్రసంగం. 9.40 విరామ సంగీతం. 9-45 పాశ్చాత్య సంగీతం. 10-35 సమాప్తి-జనగణమన

సభలు-సమావేశాలు

కృష్ణా-గోదావరి రీమోవిన్ సి. ఎస్ ఐ. టీచర్స్ సహకార సంఘం మార్చి 7 వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 8 వ తేదీ సాయంత్రం వరకు చాసుమోన్ జంక్షన్‌లో జరుగుతుంది (సి ఎస్ ఐ మిగాక) ఇతర పాఠశాలల్లో ఎనిచేయు క్రైస్తవ ఉపాధ్యాయులు, ఇతర క్రైస్తవపెద్దలుగూడా ప్రత్యేక ఆహ్వానితులుగా వోజరు కాగోరుతూ కార్యదర్శి శ్రీ వీలాల ఎంజేమిగాడు ప్రార్థిస్తున్నాడు.

ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ సమ్మె నోటీసు

త్రైపాక్షిక ఒప్పందాలను, స్వంతజి.వో.లను సైతం పాటించని ఆంధ్ర ప్రభుత్వ వైఖరికి నిరసన

విజయవాడ, మార్చి 3

1957లో త్రైపాక్షిక స్థాయిలో యేకగ్రీవంగా ఆమోదించబడిన పారిశ్రామిక క్రమశిక్షణా నిబంధనావళిని అమలు జరుపు నిరాకరిస్తున్నందుకూ, వైద్యశాఖలోని యూనియన్ల సభ్యత్వం, అర్హతలను పరిశీలించి, ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్‌ను గుర్తించాలని కార్మికశాఖ నిపారు చేసినప్పటికీ, ఆ విషయం జాప్యం చేస్తున్నందుకూ, రాష్ట్రప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ, ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ వారు ఫిబ్రవరి 26 వ తేదీన 14 రోజుల నమ్మె నోటీసు యిచ్చారు.

ఈ నోటీసులో వనివారు తమ యా క్రింది కోర్కెలను పేర్కొన్నారు

1 వనివారికి చెల్లిస్తున్న అదిక ధరల అలవెన్సును జీవనవ్యయ సూచికతో జత చేయాలి ఇది జరిగేలోగా యీ అలవెన్సు మొత్తంలో కనీసం రు. 10 లు పెంచాలి

2, జీవన వ్యయసూచికలను వినిమయ వస్తువుల ధరల ఆధారంగా తయారు చేయాలి ఈ విషయంలో జరుగుతున్న అవకతవకలను తొలగించాలి.

3 జీవితావసర వస్తువుల ధరలన్నింటిని 25 శాతం తగ్గించాలి.

4. వేతనాల పెంపుకు నిర్ణయం విషయంలో "మిగిలిపోయిన" కేసులను 1963 జూన్ 4 1968 అక్టోబర్ 10 వ తేదీలలో యూనియన్ వ్రాసిన లేఖల ఆధారంగా వేతనాలలోని పొరపొచ్చాలను సవరించాలి.

5. ఎ. పే కమిటి సిఫారసులు తదుపరి కొన్ని కొత్త ఉద్యోగాల సృష్టి జరిగింది వారికి హేచ్చుస్కేళ్లు నిర్ణయించడం జరిగింది ఈ ఉద్యోగాలకు అర్హులైన పాత వారికి గూడా కొత్తగా నిర్ణయించిన స్కేళ్ళను వర్తింప జేయాలి

6. జి 426 జి ఓ. (15-11-61) నర్సింగ్ అర్డర్లీలకు నిర్దేశించిన 55-1-60-2 70 స్కేల్‌ను ఈ కాలాలోని నర్సింగ్ అర్డర్లీలందరికి వర్తింపజేయాలి.

7. డిపార్టుమెంటల్ పే కమిటీని పునరుద్ధరించాలి

8. వేతనాల స్కేళ్ళునిర్ణయించేసందర్భంలో నాన్ మెడికల్, నాన్ మినిస్టీరియల్ ఉద్యోగులకు సంబంధించిన సమాదానాన్ని వైద్యశాఖ పే కమిటికి అందించలేదు. కాగా, యా తరగతుల వనివారి విధుల్ని బాధ్యతలను నిర్వహించి తగువిధంగా స్కేళ్లు నిర్ణయింపబడలేదు ఈ లోపాన్ని సరిదిద్దేటందుకు వేరొక్కొద్ద యేర్పాటు చేయవలసి.

9 నెలకు రు. 250 ల కంటె తక్కువ వేతనం పొందుతున్న వనివారందరికి గృహ వసతి కల్పించాలి. ఇది జరిగేలోగా నెలకు రు 20/- ల చొప్పున యింటిఅద్దె అలవెన్సు యివ్వాలి

10. తమ ఆరోగ్యానికి భంగకరంగా వుండేవిధానాలలోవనిచేసేవారికిరిస్క్ అలవెన్సు చెల్లించాలి.

11. ఉద్యోగుల వైద్యపరీక్ష గురించిన యేర్పాటును సక్రమంగా అమలుజరపాలి జబ్బుపడినవారికి ఉచిత చికిత్స సదుపాయం చేయాలి.

12. (ఎ) కంటింజెన్సీ వర్గానికి రద్దు చేయాలి, రాష్ట్రంలోని వైద్యకళాశాలతో సహా వైద్య సంస్థలన్నింటికి 1693 పంక్తి గల జి. ఓ ను వర్తింపజేయాలి.

(బి) ఈ కాలాలోని గుర్తా, వాచ్‌మెన్‌లను కాయపు ఉద్యోగులుగానే పరిగణించి. వారికి కనిష్ఠాయి వేతనం ఇవ్వాలి.

13. కొందరు ఉన్నతోద్యోగులు సాగిస్తున్న యూనియన్ వ్యతిరేక దుర్వ్యవహారాలను ఆరికట్టాలి యూనియన్ కార్యకలాపాలలో పాల్గొంటున్న కార్యకర్తలపై కేసులున్న ప్రభుత్వ ఉత్తర్వులను రద్దుచేయాలి.

14 యూనియన్ కార్యకలాపాలకు అవరోధం కల్పించే లక్ష్యంతో జరిగిన ఉద్యోగుల ట్రాన్స్‌ఫర్లను రద్దుచేయాలి

15, యూనియన్ కేంద్రకార్యాలయ ఆఫీస్ బేరర్లను బదిలీచేయరాదు.

16. ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్‌ను గుర్తించాలి

17 రాష్ట్ర కార్మికశాఖ అధికారి రూపొందించిన నిబంధనల ఆధారంగా సంప్రతింపుల యంత్రాంగాన్ని ఏర్పాటుచేయాలి.

18 అష్టాంజరీ కమిటీలలోనికి యూనియన్ ప్రతినిధులను తీసుకోవాలి

19 1950 మార్చి 12వ తేదీనాటి ఒప్పందపు షరతులలోని ఆంగీకృత అంశాలను అమలు జరపాలి

20. కోగుల సంజ్ఞాసుబ్బి ఉద్యోగుల నిష్పత్తిని పెంచాలి.

21 1962 సెప్టెంబర్‌లో లేబర్ కమిషనర్ సమక్షంలో జరిగిన ఒప్పందాన్ని అమలుపరిచి. నష్టపడిన, తప్పిపోయిన వరికరాల తిరిగిను ఉద్యోగులనుండి రాబట్టడం మానాలి

22. ఆంధ్రప్రాంతమంతటా 2513 జి. ఓ. మేరకు 30 రోజుల క్యాజువల్ సెలవు, వాహంతపు సెలవులు, 8 గంటల రోజు డ్యూటీ అమలు జరపాలి.

23. 55 సంవత్సరాల వయస్సు పైబడిన తదుపరి రిటైర్ అయిన నర్సింగ్ అర్డర్లీ సెన్షన్ కేసులను వెంటనే ఎరిష్కరించాలి.

24 మొదటి గ్రేడ్ నర్సింగ్ అర్డర్లీ సంఖ్యను పెంచాలి వారికి 1121 జి. ఓ. ప్రకారం స్కేళ్ళు అమలు చేయాలి

25, చెప్పినియోగుకు శిక్షణనివ్వి. వారిని ఉద్యోగాలలో చేర్చుకొనే వ్యవధిని యూనియన్ 1960 మే లో వ్రాసిన లేఖకు అనుగుణంగా నిర్ణయించాలి.

26 అన్నితరగతుల వనివారికి డిపొట్టు మెంటల్ ప్రమోషన్లు యివ్వాలి.

27, తెలంగాణా ప్రాంతంలో వున్న విధంగా ఆంధ్ర ప్రాంతంలో గూడా హెడ్‌వోర్డి హెడ్‌కొంటి, హెడ్ మాలి హెడ్‌కుక్, డ్రస్సర్, హెల్త్‌యిన్‌స్పెక్టర్ ఉద్యోగాలను యేర్పాటు చేయాలి.

కాళహస్తి తాలూకా ఆఫీసువద్ద సత్యాగ్రహం

కాళహస్తి, ఫిబ్రవరి 24

సత్యవేడు తాలూకా వరదయ్య పాలెం గ్రామానుంచి శ్రీ ఏ. శ్రీరాములు (ఎందాయతి వైవ్ (పెనిదెంటు) నాయకత్వాన 25 మంది రైతులు, కమ్యూనిస్టు కార్యకర్తలు కాళహస్తి మొదటితేదీనుండి ఆపులు జరపాలి.

5. 1961 జనవరి 30, తిరిగి 1962 అక్టోబర్ 15 వ తేదీలలో యూనియన్ వ్రాసిన లేఖల ఆధారంగా వేతనాలలోని పొరపొచ్చాలను సవరించాలి.

6 ఎ. పే కమిటి సిఫార్సులు తదుపరి కొన్ని కొత్త ఉద్యోగాల సృష్టి జరిగింది వారికి హేచ్చుస్కేళ్లు నిర్ణయించడం జరిగింది ఈ ఉద్యోగాలకు అర్హులైన పాత వారికి గూడా కొత్తగా నిర్ణయించిన స్కేళ్ళను వర్తింప జేయాలి

7. డిపార్టుమెంటల్ పే కమిటీని పునరుద్ధరించాలి

8. వేతనాల స్కేళ్ళునిర్ణయించేసందర్భంలో నాన్ మెడికల్, నాన్ మినిస్టీరియల్ ఉద్యోగులకు సంబంధించిన సమాదానాన్ని వైద్యశాఖ పే కమిటికి అందించలేదు. కాగా, యా తరగతుల వనివారి విధుల్ని బాధ్యతలను నిర్వహించి తగువిధంగా స్కేళ్లు నిర్ణయింపబడలేదు ఈ లోపాన్ని సరిదిద్దేటందుకు వేరొక్కొద్ద యేర్పాటు చేయవలసి.

9 నెలకు రు. 250 ల కంటె తక్కువ వేతనం పొందుతున్న వనివారందరికి గృహ వసతి కల్పించాలి. ఇది జరిగేలోగా నెలకు రు 20/- ల చొప్పున యింటిఅద్దె అలవెన్సు యివ్వాలి

10. తమ ఆరోగ్యానికి భంగకరంగా వుండేవిధానాలలోవనిచేసేవారికిరిస్క్ అలవెన్సు చెల్లించాలి.

11. ఉద్యోగుల వైద్యపరీక్ష గురించిన యేర్పాటును సక్రమంగా అమలుజరపాలి జబ్బుపడినవారికి ఉచిత చికిత్స సదుపాయం చేయాలి.

12. (ఎ) కంటింజెన్సీ వర్గానికి రద్దు చేయాలి, రాష్ట్రంలోని వైద్యకళాశాలతో సహా వైద్య సంస్థలన్నింటికి 1693 పంక్తి గల జి. ఓ ను వర్తింపజేయాలి.

(బి) ఈ కాలాలోని గుర్తా, వాచ్‌మెన్‌లను కాయపు ఉద్యోగులుగానే పరిగణించి. వారికి కనిష్ఠాయి వేతనం ఇవ్వాలి.

13. కొందరు ఉన్నతోద్యోగులు సాగిస్తున్న యూనియన్ వ్యతిరేక దుర్వ్యవహారాలను ఆరికట్టాలి యూనియన్ కార్యకలాపాలలో పాల్గొంటున్న కార్యకర్తలపై కేసులున్న ప్రభుత్వ ఉత్తర్వులను రద్దుచేయాలి.

14 యూనియన్ కార్యకలాపాలకు అవరోధం కల్పించే లక్ష్యంతో జరిగిన ఉద్యోగుల ట్రాన్స్‌ఫర్లను రద్దుచేయాలి

15, యూనియన్ కేంద్రకార్యాలయ ఆఫీస్ బేరర్లను బదిలీచేయరాదు.

16. ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్‌ను గుర్తించాలి

17 రాష్ట్ర కార్మికశాఖ అధికారి రూపొందించిన నిబంధనల ఆధారంగా సంప్రతింపుల యంత్రాంగాన్ని ఏర్పాటుచేయాలి.

18 అష్టాంజరీ కమిటీలలోనికి యూనియన్ ప్రతినిధులను తీసుకోవాలి

19 1950 మార్చి 12వ తేదీనాటి ఒప్పందపు షరతులలోని ఆంగీకృత అంశాలను అమలు జరపాలి

20. కోగుల సంజ్ఞాసుబ్బి ఉద్యోగుల నిష్పత్తిని పెంచాలి.

21 1962 సెప్టెంబర్‌లో లేబర్ కమిషనర్ సమక్షంలో జరిగిన ఒప్పందాన్ని అమలుపరిచి. నష్టపడిన, తప్పిపోయిన వరికరాల తిరిగిను ఉద్యోగులనుండి రాబట్టడం మానాలి

22. ఆంధ్రప్రాంతమంతటా 2513 జి. ఓ. మేరకు 30 రోజుల క్యాజువల్ సెలవు, వాహంతపు సెలవులు, 8 గంటల రోజు డ్యూటీ అమలు జరపాలి.

23. 55 సంవత్సరాల వయస్సు పైబడిన తదుపరి రిటైర్ అయిన నర్సింగ్ అర్డర్లీ సెన్షన్ కేసులను వెంటనే ఎరిష్కరించాలి.

24 మొదటి గ్రేడ్ నర్సింగ్ అర్డర్లీ సంఖ్యను పెంచాలి వారికి 1121 జి. ఓ. ప్రకారం స్కేళ్ళు అమలు చేయాలి

25, చెప్పినియోగుకు శిక్షణనివ్వి. వారిని ఉద్యోగాలలో చేర్చుకొనే వ్యవధిని యూనియన్ 1960 మే లో వ్రాసిన లేఖకు అనుగుణంగా నిర్ణయించాలి.

26 అన్నితరగతుల వనివారికి డిపొట్టు మెంటల్ ప్రమోషన్లు యివ్వాలి.

27, తెలంగాణా ప్రాంతంలో వున్న విధంగా ఆంధ్ర ప్రాంతంలో గూడా హెడ్‌వోర్డి హెడ్‌కొంటి, హెడ్ మాలి హెడ్‌కుక్, డ్రస్సర్, హెల్త్‌యిన్‌స్పెక్టర్ ఉద్యోగాలను యేర్పాటు చేయాలి.

జనగామ

వరంగల్‌జిల్లా కమ్యూనిస్టు జనగామ తాలూకా మద్దూడుగ్రామ ఉపసర్ పంచ శ్రీ వి సిద్దయ్య రాంరాజుపల్లె శ్రీరోయనిబండ్రయ్య గార్ల నాయకత్వంలో 11 మందితోగల దళం ఫిబ్రవరి 28న తహసీల కార్యాలయంముందు సత్యాగ్రహం చేశారు. సత్యాగ్రహులను పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అరెస్టుచేశారు.

సర్వాపురం

ఈ నెల 25, 26 తేదీలలో దిగువ దళాలు సర్వాపురంలో సత్యాగ్రహం చేశాయి.

శ్రీ తూమా గౌడు నాయకత్వాన 30 మంది గల తిమ్మాపురం, నాగసానిపల్లి సత్యాగ్రహ దళాలు.

సర్పంచు పల్లయ్య నాయకత్వాన ఆర్మాపురం మెంచి 85 మంది దళం.

శ్రీ నర్సింహారెడ్డి సంపదు నాయకత్వాన గౌడపురం దళం 42 మంది.

సీతారాంపురం

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా సీతారాంపురం గ్రామములో ఈనెల 22 వ తేదీన సంచాయతీ అధ్యక్షులయిన శ్రీ తాటుపల్లి జగన్నాధరావు అధ్యక్షత్వాన యువజనులంతా సమావేశమై గ్రామ యువజనసంఘం ఏర్పాటు చేసుకొన్నారు. శ్రీ మక్కా రాములు కార్యదర్శిగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

గంపలగూడెం

పత్యాగ్రహం చేయడానికి శ్రీ నువారపు జగన్మోహనరావుగారి నాయకత్వాన తియ్యూరు వెళ్తున్న గంపలగూడెం దళానికి వీడ్కోలు యిచ్చే సందర్భంగా 23 వ తేదీ రాత్రి గంపలగూడెంలో బహిరంగసభ జరిగింది. సభకు స్థానిక న్యాయవాడులు, శ్రీ కొల్లా నరసింహారావు అధ్యక్షత వహించారు సభలో తాలూకా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ వీట రాహారావు, శ్రీ ఎంకట వీరభద్రరావు సత్యాగ్రహంపై మాట్లాడారు. సత్యాగ్రహానికి వెళ్తున్న దళంలోని సత్యాగ్రహులను సభకు పరిచయం చేశారు ఇందులో కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీల ప్రముఖులు వున్నారు. సభకు వెయ్యిమంది ప్రజలు హాజరయ్యారు. సభానంతరం కాజ దళంచే 'ఎల్నాటియుద్ధం" బుర్ర కథ చెప్పబడింది.

అవసర వస్తువుల ధరలు తగ్గాలి

తణుకు, ఫిబ్రవరి 26

వశిష్ఠగోదావరిజిల్లా వెనుకబడిన తీరగతుల కార్యకర్తల సమావేశం 26వ తేదీ శ్రీ వంకెట్ట సుబ్బారావుగారి అధ్యక్షతన జరిగింది. సభకు ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తాలుకాల పంచ ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లం పాపిక్కొండలరావు గారు ప్రారంభించారు. తర్వాత శ్రీ ఎం కృపాదానం, శ్రీ పంతంగాని నర్సింహమూర్తి శ్రీ కోట శేషయ్య శ్రీ బొద్దాన్ని ఈశ్వన్న, శ్రీ యం. యస్. మూర్తి, శ్రీ అప్పికొండ కృష్ణమూర్తి చౌదరి వెనుకబడిన తరగతుల దుస్థితిపైన్ ఉపన్యసించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇతర వెనుకబడిన తరగతుల వారికి తగ్గించివేసిన సహాయాలన్నీ పూర్వపద్ధతిలో పునరుద్ధరించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుత నిత్యజీవితావసరాలన్నిటికి అధికంగా ధరలు పెరిగిపోయినందున వెనుకబడి పోయిన ప్రజలందరికీ జీవితాలు దుర్భరమై పోయినపని కాపున వారి ధరలను వెంటనే తగ్గించుటకు అవసరమైన చర్యలు తీసుకొన వలసిందసికోరారు.

